# పాపం బామ్మగారు!

కె. రమణమ్మ

"నాన్నమ్మోయ్!"....

"ఎవరు?" వరండాలో కూర్చుని భాగవతం చదువుకుంటున్న బామ్మగారు చప్పున పుస్తకం మూసేసి కళ్ళద్దాలలో నుంచి ఆ వస్తున్న వ్యక్తి వైపు పరీక్షగా చూసేరు.

"నేను నాన్నమ్మా గుర్తు పట్టలేదా? సుబ్బశాస్త్రిగారబ్బాయిని" ఖరీదైన సూటులో మెరిసిపోతున్న యువకుడు వచ్చి బామ్మగారి ప్రక్కన కూర్చున్నాడు.

"నీ పేరు....రామారావు కదూ"

"అవును నాన్నమ్మా".

"ఓరి భడవా నువ్వట్రా ఎవరో అనుకున్నాను. ఏమిటోరా ఈ మధ్య దృష్టి బొత్తిగా ఆనటంలేదు. దగ్గరగా వస్తేగాని మనిషిని గుర్తుపట్టలేకపోతున్నాను. రామిగా నిన్నింతప్పుడు చూసేనురా మళ్ళీ ఇదే చూడటం. తోటకూర కాడలా ఎదిగిపోయేవు. చాలాకాలం నుంచి మన కుటుంబాల మధ్య రాకపోకలు లేకపోవడం మూలంగా ఎవరిని సరిగ్గా గుర్తుపట్టలేకపోతున్నాను. అవును నీవు అమెరికా వెళ్లేవని విన్నాను నిజమేనా?" మనవడి భుజంమీద చేయివేసి అతని వైపు ఆప్యాయంగా చూసేరు బామ్మగారు.

"అవును. మొన్నే వచ్చేను. నీ దగ్గరుండొచ్చని ఈవూరిలోనే వుద్యోగం చూసుకుంటున్నాను?

"నానాయనే. నేనంటే నీకెంత అభిమానం. అవును రామిగా యింతకీ అమెరికాలో ఏమిటుంటాయిరా?"

"ఏమిటుంటాయంటే ఏమి చెప్పను? నాన్నమ్మా! గొప్ప విశేషమేమిటంటే సగటున అక్కడ మనిషికో కారుంటుంది తెలుసా?"

"అలాగట్రా! మరి నువ్వొకటి కొని తెచ్చుకోలేకపోయావా?"

"బాగానేవుంది నాన్నమ్మా. కారు తెచ్చుకోవాలంటే మాటలా. దాన్ని ఆదేశం నుంచి ఈ దేశానికి తెచ్చేసరికి కొన్న ఖరీదుకన్నా ఎక్కువ ఖర్చులైపోతాయి. అయినా దాని గురించి యిప్పుడెందుకుగాని ముందీ పళ్ళు తీసుకో" సూట్‌కేసులోంచి డజను బత్తాయి పళ్ళు తీసి బామ్మగారి చేతికందించేడు రామారావు.

"వెర్రి నాగన్న! నా కోసం యివన్నీ మోసుకొచ్చావా? నేనంటే నీకెంత ఆపేక్ష. ఒసే లక్ష్మీ బావొచ్చాడే. ఇలారా! నీకు గుర్తుందిరా. ఎప్పుడో చిన్నప్పుడు చూశావు. అదే మీ అత్తయ్య కూతురు లక్ష్మి."

లక్ష్మి మెరుపు తీగెలా వరండాలోనికి వచ్చినట్లే వచ్చి రామారావును చూసి సిగ్గుతో తుర్రున గదిలోనికి పారిపోయింది.

"ఒసే లక్ష్మీ ఎక్కడున్నావే ఇలారా. ఏమిటో పిచ్చిపిల్లకు తగని సిగ్గు. అయినా ఎంతకాలం వుంటుందిలే ఈ సిగ్గు. ఆ మూడు ముళ్ళు పడే వరకే. అయ్యో నామతి మండ నిన్ను చూసి అడగడమే మరచిపోయాను. మీ మేనమామ మరదలు ఎవరికోనో తెచ్చి

పోయిందని విన్నాను నిజమేనా?" నోరు సాగదీసి బుగ్గలు నొక్కుకుంటూ. నెమ్మదిగా అడిగారు బామ్మగారు.

"ఏమో నాన్నమ్మా ఆ విషయం ఎవరూ నాతో చెప్పలేదే."

"తల్లిదండ్రులకి నీకేం తెలుస్తుందిలే ఏదో వుండబట్టక అడిగేను అమ్మా నాన్న కులాసాయేనా ఏమిటోరా రామిగా రామారావు నాకు మరి మతిమరుపు వచ్చేస్తున్నది" అంటూ కళ్ళద్దాలను పైకెత్తి పైటకొంగుతో తుడుచుకుని మళ్ళీ పెట్టుకున్నారు.

"అంతా కులాసా నాన్నగారు మొన్న పుట్టిన వాళ్ళం చూస్తే మరి మరువు. నీ కంటే దండిగా ఆశ్చర్యం మేము లేము నాన్నమ్మా" అంటూనే ఇల్లంతా ఒక్కసారి పరీక్షగా చూసేడు రామారావు.

"నా బాధ నీకేం తెలుసు. పచ్చి పాపు గంటయినా నీకు కాఫీ నీళ్ళయినా పోయ కుండా మాటల్లో దింపేసేను ఇలా కూర్చో ప్రయాణం చేసి వచ్చావు. ఎప్పుడు ఎంగిలి పడ్డావో ఏమో. వుండరా ఇదిగో" అంటూ లోనికి వెళ్ళిన బామ్మగారు కప్పులో కాఫీ తెచ్చి అందించేరు.

"కాఫీ బహు రుచిగా వుంది నాన్నమ్మా" అంటూ రామారావు రెండు గుటకల్లో కాఫీ తాగేసి కప్పు బల్లమీద పెట్టేడు.

ఆ తర్వాత రామారావు స్నానానికి వెళ్ళిపోయాడు. బామ్మగారు వంట ప్రయత్నంలో పడ్డారు అక్కడ. రామారావుకు భోజనం చేసేసరికి మధ్యాహ్నం దాటిపోయింది.

"ఇంకా రామిగా! నువ్వు రాక రాక వచ్చావని నాకెన్నో పిండివంటలు చేద్దామనుకున్నాను. మరి కొంచెం వేసుకోరా. ఏమిటా తిండి కోడి ఎలికలా తిని ఎండిపోయావో మనిషివి. బాగా తినాలి" గిన్నెలోని పర

మాన్నం రామారావు కంచంలో వంచారు బామ్మగారు. నాన్నమ్మ అభిమానానికి ఎంతో పొంగిపోయి కంచంలోని పాయసమంతా జుర్రేశాడు రామారావు.

"రామిగా మాలక్ష్మి పక్కని మరక్కలా వుంది. నీవు చూసేవుకదా. దానికి రాని పనంటూలేదు. పైగా ఎ. యు. సి. చదువుతున్నాది. నెమ్మదస్తురాలు నిన్ను చూసి నచ్చుకుంది నీకిచ్చి చేయాలని వుందిరా నాకు. కాని కట్నం విషయంలో ....." మధ్యలో నాన్చేశారు బామ్మగారు.

"కోడలి కట్నం పుచ్చుకోవాలి. అమ్మకి, నాన్నకి ఇష్టంలేకపోయినా సరే వాళ్ళని ఎదిరించి నేను లక్ష్మినే చేసుకుంటాను. నాకు లక్ష్మి బాగా నచ్చింది. నీవు నిశ్చింతగా వుండు. నాన్నగారు ఒక్కమాట ఈ విషయం కొద్ది రోజులవరకు మరెవ్వరికీ చెప్పకేం. మాఅమ్మ మళ్ళీవుందాం సమయం చూసి నేనే బయటపెడతాను."

"అలాగేలేరా ఇదివేసుకో" బామ్మగారు వక్కపొడి తెచ్చి మసాలా చేతిలో వేసేరు. వక్కపొడి అందిస్తున్నప్పుడు బామ్మగారి చేతి వుంగరం రామారావు కంట మెరిసింది. "నాన్నమ్మా. ఆ వుంగరం చాలా బాగుంది. ఎప్పుడు చేయించుకున్నావు?" ఆ వుంగరం పైపు తదేకంగా చూస్తూ అన్నాడు రామారావు

"ఎప్పుడో మీ తాతయ్యగారు కొన్నారు. కాని చాలా పాతదైపోయింది. నచ్చినాగ న్నది. నీవంతలా ముచ్చటపడుతున్నావు. తీసుకో." రామారావు వద్దంటున్నా మసాలా చేతికి తొడిగేసేరు బామ్మగారు.

"నాన్నమ్మా! నేనో లాంతరు వెలుంచి యింక మాకం వెళ్ళను." రెండింట్లో కాఫీ కలుపుతున్న బామ్మగారి ప్రక్కనే చేరేడు

రామారావు.

"ఏమిటో చెప్పు."

"ఏమీ లేదు. నాన్న ప్రస్తుతం అప్పుల్లో వున్నాడు. నిన్ను ఒక ఐదువందలు అప్పుగా యిమ్మన్నాడు. ఆ తర్వాత నెమ్మదిగా నీకు తీర్చుకుంటాడుట .... కొంచెం సేపాగి మళ్ళీ నాన్నమ్మా నీకు జరిగిన అన్యాయానికి నాన్న మనసులో ఎంత కుమిలిపోతున్నాడో తెలుసా? దానికితోడు ఈ అప్పులవాళ్ళు ఒకటే పీక్కు తింటున్నారు వీటి మూలంగా మనశ్శాంతి లేక నాన్న మంచం పట్టేస్తారేమోనని భయంగా వుంది." అంటూ నాన్నమ్మవైపు జాలిగా చూసేడు.

"అలాగా. బాధపడకు నాయనా. నీవు బాధపడితే నేను చూడలేనురా. అన్నాలడినా ఎంతైనా నా కొడుకు. ఎప్పటికైనా నాకు కాకుండా పోతాడా? చూడు రామిగా ఎందుకైనా వుంటాయి ఆరువందలిస్తాను పట్టుకెళ్లు" అంటూ డబ్బాలోని పిండి తీసి జల్లించడం మొదలుపెట్టేరు.

"నాన్నమ్మో ఇప్పుడివన్నీ ఎందుకు. పాయసం పెట్టేవుగా నీ చల్లని చేత్తో చాలదూ."

"నీవు యిన్నాళ్ళు అమెరికాలో హోటల్ మెతుకులు మింగి వచ్చేవు. రుచికరమైన వంటలా పాడా. అందుకని కమ్మని నెయ్యి వేసి బొబ్బట్లు చేస్తున్నాను తిని వెళుదువు గాని." మనవడికి బొబ్బట్లు చేసిపెట్టాలని తెగ హడావిడి పడిపోతున్నారు బామ్మగారు.

సాయంత్రం ఆరుగంటల ట్రయిన్‌కు బయలు దేరేడు రామారావు. బామ్మగారు మనవడు ట్రోవలో తినడానికి సున్నుండలు, కొడుక్కు ఇష్టమని ఇన్ని అప్పడాలు, వడియాలు మూట కట్టింది." రామిగా నా మీద అభిమానముంచి నన్ను చూడ్డానికొచ్చావు. నిన్ను వట్టిచేతులతో పంపడం నా కిష్టం లేదురా. ఈ డబ్బు పెట్టి సూటు కుట్టించుకో" అంటూ వెళ్ళిపోయేముందు మనవడి చేతిలో వందరూపాయల నోటు పెట్టి మనవడు వెళ్ళిపోతున్నందుకు కళ్ళంట నీళ్ళు పెట్టుకున్నారు బామ్మగారు.

"ఇంకా వారం రోజుల్లో నీ దగ్గరే వుంటాగా" "బాధ పడకు" "మరి వస్తా" వంగి నాన్నమ్మ కాళ్ళకు కళ్ళు కద్దుకుని రిక్షా ఎక్కి పోయాడు రామారావు.

* * *

"నాన్నమ్మోయ్"....

"ఎవరు ?"

"నేను నాన్నమ్మా సుబ్బిశాస్త్రిగారిబ్బాయిని గుర్తుపట్టలేదా ?"

సుబ్బిశాస్త్రిగారబ్బాయంటాడేమిటి. నిన్నేకదా వాడు వచ్చి వెళ్ళింది. నాకు ఒక్కడే మనవడే. వీడు దొంగ వెధవలా వున్నాడు ఈ కాలంలో దొంగెవరో దొరెవరో పోల్చుకోవడం కష్టం. మనస్సులో అనుకొని "చూడబ్బాయ్ ఈ వూళ్లో చాలా మంది సుబ్బిశాస్త్రి గార్లున్నారు. ఈ యిల్లు కాదు. ప్రక్క వీధిలో కెళ్ళి అడిగిచూడు" ఇంకా బామ్మగారు ఏదో అనే లోపునే" ఏమిటమ్మా మనుమడిని పోల్చుకోలేక పోతున్నావా. నా కొడుకు రాము. మొన్నే అమెరికా నుంచి వచ్చాడు. నిన్ను చూస్తానంటే తీసుకొచ్చాను." అంటూ నవ్వుతూ వచ్చారు సుబ్బిశాస్త్రిగారు.

లోనికి వచ్చిన తండ్రి, కొడుకులను చూసి తల తిరిగినట్లయి నిల్చున్న చోటనే కూలబడి పోయారు బామ్మగారు.